# Government City College (Autonomous)
# Hyderabad-500002

**(Affiliated to Osmania University)**
**Accredited with B++ Grade by NAAC**
https://gdcts.cgg.gov.in/charminar.edu

## Department of Telugu

**'Telugu Language - Employment Opportunities'**

**Online International Conference**

| | |
|---|---|
| Department | **Telugu** |
| Date | **27th July 2020** |
| Guests & Resource persons | **Kasireddy Venkata Reddy,** Former Head, Department of Telugu Osmania University, Hyderabad<br>**Prof.Ganesh Thottempudi,** University of Berlin, Germany |
| Summary | There is a misconception among many students that there are no job opportunities in the field of Telugu Language and Literature. But students with clear pronunciation, language skills, expressive ability, time spirit and creative skills in Telugu have wide employment opportunities in print and electronic media. To create awareness on the topic the dept has organized an Online International conference on the topic of 'Telugu Language - Employment Opportunities'<br>Speakers who participated in this conference were Prof. Kasireddy Venkata Reddy and Prof.Ganesh Thottempudi made students aware about employment opportunities. The students expressed their satisfaction that this program was very useful for them. Avadhanam Sujatha, HoD, Smt.N.Anantha Lakshmi, Smt.B.Catherina were the other faculty who participated in this conference.<br>The conference was convened by Dr. P. Kamalasudha Rani Asst Prof of Telugu |
| Students participated | **405** |

# Government City College (Autonomous) Hyderabad-500002

**(Affiliated to Osmania University)**
**Accredited with B++ Grade by NAAC**
https://gdcts.cgg.gov.in/charminar.edu


## Department of Telugu

### 'తెలుగు భాష – ఉద్యోగ అవకాశాలు'

(అంతర్జాల అంతర్జాతీయ సదస్సు)

తేది 27-07- 2020

**వక్తలు:**


ఆచార్య కసిరెడ్డి వెంకట రెడ్డి, పూర్వ అధ్యక్షులు, తెలుగు శాఖ, ఉస్మానియా విశ్వ విద్యాలయం. హైదరాబాద్ ఆచార్య

ఆచార్య గణేష్ తొట్టెంపూడి, బెర్లిన్ యూనివర్సిటీ, జర్మనీ

**సదస్సు లక్ష్యం**


మాతృభాష తెలుగు లో ఉద్యోగ అవకాశాలు లేవనే ఒక అపోహ చాలా మంది.విద్యార్థుల్లో వుంది. కాని తెలుగులో స్పష్టమైన ఉచ్చారణ, భాషా నైపుణ్యాలు, అభివ్యక్తీకరణ సామర్థ్యం, సమయ స్ఫూర్తి, సృజనాత్మక నైపుణ్యాలు ఉన్న విద్యార్థులకు ప్రచురణ, ప్రసార మాధ్యమాల్లో విస్తృతంగా ఉపాధి అవకాశాలు ఉన్నాయి. విద్యార్థుల్లో ఈ రకమైన అవగాహన కలిగించాలనే సంకల్పంతో 'తెలుగు భాష – ఉపాధి అవకాశాలు' అనే అంశంపై ప్రభుత్వ సిటీ కళాశాల తెలుగు శాఖ పక్షాన అంతర్జాతీయ, అంతర్జాల సదస్సు నిర్వహించింది. ఈ సదస్సులో పాల్గొన్న వక్తలు ఆచార్య కసిరెడ్డి వెంకట రెడ్డి ఆచార్య. గణేశ్ తొట్టెం పూడి విద్యార్థులకు ఉపాధి అవకాశాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం తమకు ఎంతగానో ఉపయోగపడిందని విద్యార్థులు సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సదస్సులో తెలుగు శాఖ అధ్యక్షులు అవధానం సుజాత, తెలుగు శాఖ సహాయ ఆచార్యులు, శ్రీమతి అనంత లక్ష్మి, శ్రీమతి కేథరీన, 400కి పైగా విద్యార్థులు పాల్గొన్న ఈ సమావేశాన్ని సహాయా ఆచార్యులు డా.పి.కమల సుధారాణి సమన్వయం చేశారు.




Convener Dr.P.Kamala Sudha Rani

# Resource Person on Online




**నమస్తే తెలంగాణ**

## 'మాతృభాష అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి'

బషీర్‌బాగ్ : తెలుగు భాష ఎంతో తీయనైన భాష అని, మాతృభాష అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నయాపూల్ ప్రభుత్వ సిటీ కళాశాల తెలుగు విభాగం ప్రిన్సిపాల్ డాక్టర్ విజయలక్ష్మి అన్నారు. ఈ మేరకు సోమవారం ఆమె అధ్యక్షతన 'తెలుగు భాష–ఉద్యోగ అవకాశాలు' అనే అంశంపై కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ వెబ్‌నార్ సదస్సును నిర్వహించినట్లు ఆమె ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఉస్మానియా తెలుగు శాఖ విశ్రాంత ఆచార్యులు, నిరంతర సాహితీ చైతన్యమూర్తి, ఉపన్యాస కేసరి డాక్టర్ కసిరెడ్డి వెంకట్‌రెడ్డి, తెలుగు భాషలో అంతర్జాతీయ స్థాయిలో ఎదిగి (డిజిటల్ హ్యూమానిటీస్) జర్మనీలో కృషి చేస్తున్న డాక్టర్ గణేశ్ ముఖ్య వక్తలుగా విచ్చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రాథమిక స్థాయి నుంచి క్షేత్ర స్థాయి వరకు తెలుగు తప్పనిసరిగా ఉండాలని, జర్నలిజంలో, శాసనాల పరిశోధనల్లోనూ, న్యాయశాస్త్ర ప్రభుత్వ శాఖలలో తెలుగు ప్రచారం ద్వారా ఉద్యోగాలు పొందవచ్చునని తెలిపారు. డాక్టర్ గణేశ్ మాట్లాడుతూ.. ఆధునిక సాంకేతిక యుగంలో తెలుగు ద్వారా ఏ విధంగా ఉపాధి పొందవచ్చునో తెలిపారు. ప్రశ్నించడం ద్వారానే విద్యార్థులు జ్ఞానాన్ని పొందవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమ ముఖ్య నిర్వాహకులుగా తెలుగు విభాగం అధ్యాపకురాలు డాక్టర్ కమల, సుధారాణి, తెలుగు విభాగం అధ్యాపకులు, హెచ్ఓడీ అవధానం సుజాత, అనంతలక్ష్మి, కేథరీనా తదితరులు పాల్గొన్నారు.

Date : 28/07/2020 EditionName : Hyderabad PageNo : Page 07

# Press Clipping